జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 6 | మార్చి | 2026 | పేజీలు: 9



ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

9

# జగిత్యాల జంగ్...

- 'అసలు' వర్సెస్ 'వలస' సెగలు...!
- మూడు పార్టీల్లో అదే తీరు...
- ఎవరి గ్రూపు వారిదే... ఎవరిగోల వారిదే!
- అయోమయంలో కేడర్...



6



9

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి


నిర్దేశించిన పణాళిక, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి

6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు కార్యక్రమాలు

మార్చి 12న సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ

కలెక్టర్ గరిమ అగ్రవాల్

7





7

## ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# 17వ వార్డులో విద్యుత్ ప్రజాబాట




కోరుట్ల,మార్చి 05 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలోని 17వ వార్డులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేరు మార్పిడి, లో వోల్టేజ్ సమస్యలు మరియు ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను స్థానిక కౌన్సిలర్ సౌగ్రాభి అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే స్పందించి కొన్ని సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల టౌన్–1 ఏఈ శ్యామ్, ఫోర్‌మెన్ సత్యనారాయణ, లైన్మెన్ కే. వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంత్, రవి, అక్బర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. వార్డులోని ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశం

మెట్‌పల్లి, మార్చి 5 (ప్రజా జ్యోతి):



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సమయానికి అందేలా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎక్కువ కాలంగా బకాయిలు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులు వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. పన్నుల వసూళ్ల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమయానికి పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని సూచించారు. మున్సిపల్ సేవలను మెరుగుపరచడంలో పన్నుల వసూళ్లు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

కొడిమ్యాల, మార్చి 05,(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో చేసిన ఏర్పాట్లపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ సుంకపాక నాంపల్లి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రాజయ్య, స్థానిక ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ కేసు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

బీర్ పూర్, మార్చి 05 (ప్రజా జ్యోతి):



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగుర్‌కి చెందిన దళిత మహిళపై దాడికి పాల్పడి, కులం పేరుతో దూషించిన బీసీ గౌడ వర్గానికి చెందిన ఏడుగురు వ్యక్తులపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం మాదిగ డిమాండ్ చేశారు. బాధిత మహిళ చుంచు రాధకు చెందిన 6 గుంటల స్థలాన్ని (సర్వే నెం. 212ఇ/1) అదే గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ గౌడ్ అక్రమంగా కబ్జా చేసి షెడ్డు నిర్మించారు. ఫిబ్రవరి 13న ఆ అక్రమ నిర్మాణాన్ని తొలగించే క్రమంలో రాధకు సహాయంగా వచ్చిన కాంతమ్మ అనే మహిళపై శ్రీనివాస్ గౌడ్ మరియు అతని అనుచరులు విచక్షణారహితంగా దాడి చేశారు. “మాదిగ” అని కులం పేరుతో దూషిస్తూ, సెల్ ఫోన్ లాక్కుని నానా బూతులు తిట్టారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే డీఎస్పీ స్థాయి అధికారి విచారణ పూర్తి చేశారని, నిందితులుగా ఉన్న శీలం శ్రీనివాస్, అతని భార్య దేవేంద్ర, ఎండపల్లి నారాయణ, బట్టల చంద్రయ్య, విజయ, పూర్ణ చందర్ మరియు అతని భార్యపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదయ్యాయని గంగారాం తెలిపారు. సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ పోలీసులు వారిని అరెస్ట్ చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని, పోలీసులు తక్షణమే స్పందించి నిందితులను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బెజ్జంకి సతీష్ మాదిగ, అనిల్ మాదిగ, సునీల్ మాదిగ, కిషన్ మాదిగ బాధితులు పాల్గొన్నారు.

# డబిడ్డ పెళ్లికి నగదు, కానుకలు అందజేసిన 3వ వార్డు కౌన్సిలర్



చొప్పదండి, మార్చి 5 (ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణం 3వ వార్డులో ఆడబిడ్డ పెళ్లికి గురువారం మూడో వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ నగదు, కానుకలు అందజేశారు. మూడో వార్డు ప్రజలకు వార్డు పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 3000 రూపాయల నగదు, పట్టు వస్త్రాలు కానుకగా అందజేస్తామని గత ఎన్నికలలో హామీ ఇచ్చా ు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం గోరంటల తిరుపతి–సుజాత కూతురి పెళ్లి సందర్భంగా రూ.3000, పట్టు వస్త్రాలు అందజేశారు. ప్రజల ఆనందంలోభాగస్వాములవుతూ, ముఖ్యంగా సాధారణ కుటుంబాలకు కొంత ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తూ, భవిష్యత్తులో కూడా 3వ వార్డు అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని అర్చన శ్రవణ్ కుమార్ ఆకాంక్షించారు.

# విద్యార్థులకు చదవు నైపుణ్యాలు తప్పనిసరి



మెట్‌పల్లి, మార్చి 5(ప్రజా జ్యోతి):

మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదవు సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారు. తనిఖీ సమయంలో 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించిన కలెక్టర్ ప్రధానోపాధ్యాయురాలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని, లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోసారి పాఠశాలను సందర్శించే లోపు పరిస్థితి మెరుగుపడకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థుల చదువులో నాణ్యత పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

## బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు




కరీంనగర్ టౌన్, మార్చి 5 (ప్రజాజ్యోతి )

స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ ఒలంపియాడ్‌లో పాఠశాల విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందేందుకు అవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, వాటి ద్వారా మంచి అవకాశాలను సాధించి ఉన్నతమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని, కఠోర సాధనతో ధారాళంగా మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విషయాలపై సమగ్ర అవగాహనతో ముందంజలో నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

### పతకాలు సాధించిన విద్యార్థు

ఏ. శ్రియాన్ రెడ్డి (రజత పతకం), వి. వేదవిహార్ (బంగారు పతకం), జి. విశాల్ (కాంస్య పతకం)6వ తరగతి: కే. సుకృత (బంగారు పతకం) , 7వ తరగతి: ఏం. లిఖిత్ (రజత పతకం), బి. తన్మయి (బంగారు పతకం), పి. సుశ్రిత్ (కాంస్య పతకం), 8వ తరగతి: ఏం. విగ్నేష్ చంద్ర (బంగారు పతకం), ఎల్. అక్షయ (రజత పతకం)9వ తరగతి: ఏ. యాష్ చంద్ర (కాంస్య పతకం), సిహెచ్. శ్రీహిత (రజత పతకం), టి. అమిత్ విక్రమ్ (బంగారు పతకం). విజేత విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



గంభీరావుపేట మార్చి 5 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో నీ షాదీఖానాలో గురువారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులనుతహసిల్దార్ మారుతి రెడ్డి, ఏం సి చైర్మన్ కొమిరిశెట్టి విజయ ఆధ్వర్యంలో ప్రారంభించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు హాజరై వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి 45, కల్యాణ లక్ష్మి ఒకటి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. చెక్కులు పంపిణీ కార్యక్రమం ఈ ప్రభుత్వం 2023 నుంచి ఇప్పటివరకు గంభీరావుపేట మండలంలో 389 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్అప్లికేషన్లు స్వీకరించడం జరిగిందని, ఇప్పటివరకు 286 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, మిగతా 103, చెక్కులు మంజూరు కోసం కార్యాలయంలో ఉన్నాయని వాటిని కూడా ఈ నెలాఖరు వరకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు పెళ్లి చేయడానికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా మంజూరు చేస్తుందని అన్నారు. మరి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో ఇది చాలా చాలా ప్రధానమైనటువంటిది, చాలా ముఖ్యమైనటువంటి కార్యక్రమం ఈ రెండు కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని, ఇంకా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తో పటు అనేక సంక్షేమ పథకాలు ఎల్లప్పుడుఅమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఆర్ ఐ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు,సర్పంచులు మల్లు గారి పద్మ, మద్దుల రాజిరెడ్డి, ప్రశాంత్ ,దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ఎర్రం లతిక, భూక్య పద్మ, పిట్ల ఎల్లయ్య, చేకోటి మహేష్ యాదవ్, రాజబోయిన అర్చన, తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటిలింగం, తో పాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించని

# రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు







పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి): సిఎంఆర్ బియ్యం బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెండింగ్ సిఎంఆర్ రైస్ బకాయిలపై డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేకసార్లు గడువు ఇచ్చినా సిఎంఆర్ లక్ష్యానికి అనుగుణంగా బియ్యం ఇవ్వని మిల్లర్లకు విధించిన జరిమానా రుసుమును శనివారం నాటికి తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. లేనిపక్షంలో సంబంధిత మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని స్పష్టం చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రికార్డుల్లో ఉన్న ధాన్యం మిల్లుల్లో కనిపించకపోవడంతో సంబంధిత మిల్లర్ల నుంచి ధాన్యానికి సంబంధించిన బకాయిలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. డిఫాల్టర్లుగా గుర్తించిన మిల్లుల యజమానులు, డైరెక్టర్లు, లీజుదారులు, కుటుంబ సభ్యుల ఆస్తులపై లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు డిఫాల్టర్లుగా మారితే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు. అటువంటి పరిస్థితి రాకుండా బకాయిలను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఏసిపి రమేష్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీళ్లు పోయే దారేది..?

**రోడ్డుపైకి చేరిన చెరువు నీరు...**

**కుంటను తలపిస్తున్న నాచుపల్లి గ్రామం**

**మునిగిన రెండు ఎకరాల పొలం**

**రాకపోకలకు ఇబ్బందులు**





కొడిమ్యాల,మార్చి 05,(ప్రజాజ్యోతి): చెరువు నీరు వెళ్లే సహజ మార్గం మూసుకుపోవడంతో నీరు బయటకు వెళ్లే దారి లేక రహదారి పైకి నీరు చేరి గ్రామం కుంటను తలపించే పరిస్థితి నెలకొంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద చెరువు నీరు వెళ్లే దారి మూసుకుపోవడంతో నీరు రహదారిపై చేరి రోడ్డు కుంటను తలపిస్తుంది. దీంతో గ్రామంలోని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువు నుంచి బయటకు వెళ్లే కాలువపై నిర్మాణం చేపట్టడంతోనే ఈ సమస్య ఏర్పడిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు నీరు వెళ్లే మార్గాన్ని పునరుద్ధరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేదంటే వర్షాకాలంలో గ్రామం మొత్తం ముంపు సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నీళ్లు వెళ్లే దారి మూసి.. పొలం ముంచేశారు.**

“చెరువు నీరు వెళ్లే దారి మూసుకుపోవడంతో నా రెండు ఎకరాల పొలం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. నీరు బయటకు వెళ్లకపోవడంతో పొలంలోనే నిల్వైపోయింది. ఈ పరిస్థితిలో పంట సాగు చేయలేక తీవ్రంగా నష్టపోతున్నాను. అధికారులు వెంటనే స్పందించి నీరు వెళ్లే మార్గాన్ని సరిచేసి మాకు న్యాయం చేయాలి.”

## 24 డప్పులు గజ్జల వితరణ



ఎల్లారెడ్డిపేట మార్చ్ 5 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి కి చెందిన పెంజర్ల దేవయ్య మాజీ ఉప సర్పంచ్ దుర్గా ట్రేడర్స్ వ్యవస్థాపకుడు గొల్లపల్లిలోని మాదిగ సోదరులకు దేవయ్య తండ్రి పెంజర్ల రాములు జ్ఞాపకార్థం 20000 రూపాయల విలువగల డబ్బులను అందించారు. తన ఉదారవాదాన్ని చాటుకున్నాడు. వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గూడెం లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో కళ్యాణ మహోత్సవం



ముస్తాబాద్, మార్చ్ 5 ( ప్రజా జ్యోతి):

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తుల నడుమ స్వామివారి కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత చైర్మన్ మాధవి వెంకటేశ్వరరావు, ఆలయ అధ్యక్షులు బాలమల్లు రమాపతిరావు, సరిత, బయిరినేని వెంకటేశ్వరరావు, శృతి, లక్ష్మీ మనోహర్ రావు, అంజాలరావు, శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, శరత్ రావు, ఏనుగు విజయ రామారావు, బీజేపీ మండల అధ్యక్షులు క్రాంతి , వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. అలాగే గూడెం సర్పంచ్ తాటిపల్లి శంకర్, ఉపసర్పంచ్ భవిత నవీన్, వార్డు సభ్యులు కుంట రవి, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా పాలన, ప్రగతి పై సన్నాహక సమావేశం

**పలు అంశాల ప్రతిపాదనలు చర్చ,**

**ఎంపీడీవో కృపాకర్,**

ఎండపల్లి, మార్చి 05,ప్రజా జ్యోతి

తెలంగాణలో మార్చి 6 నుండి 12 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి,99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయం లో మండలంలోని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కృపాకర్ ఆధ్వర్యంలో సన్న హక సమావేశం నిర్వహించారు, దానిలో భాగంగా 10 ప్రధాన అంశాల తో (థీమ్స్) ప్రతిపాదించబడింది,పరిసరాల పరిశుభ్రత,ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్ ఆరోగ్యం,సురక్షితంగా గమ్యం చేరుకోండి (ఎరైవ్ ఎ లైవ్), సంక్షేమం, పిల్లల భద్రత రక్షణ ,నో డ్రగ్స్,రైతులు (వ్యవసాయం)విద్య, యువత క్రీడలు మహిళలు పర్యావరణం తదితర అంశాలు ప్రతిపాదించడం జరిగింది.



# ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు

## ఆధార్ అప్ డేషన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి- 05:

ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలని, ఆధార్ కార్డు ఉన్న విద్యార్థులకు అవి అప్డేట్ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పర్యటించి ఆధార్ కార్డు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి పౌరుడు కి ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేకుండా ఎవరు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ కార్డు లేని వ్యక్తులను గుర్తించి వారికి నూతన ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఆధార్ కార్డు సవరణ, అప్ డేట్ కూడా ఎప్పటికప్పుడు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో పాలకవర్గానికి ఘన సన్మానం



చొప్పదండి, మార్చి 5 (ప్రజాజ్యోతి):

చొప్పదండి సాయిబాబా ఆలయంలో తృతీయ వార్షికోత్సవం పురస్కరించు కొని గురువారంనగర సంకీర్తన, పల్లకీ సేవా, అన్నప్రసాదం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటి పాలకవర్గం చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య తోసహా అన్నివార్డుల కౌన్సిలర్ లను ఆలయ ట్రస్టు కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. కమిటి సభ్యులు డోలిరాజయ్య, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి అనందం, తాటిపెల్లి అంజయ్య,,గుర్రం చంద్రారెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మినర్సయ్య, పిట్టల లచ్చున్న, బ్రాహ్మణపెల్లి నాగరాజా చారీ, గుర్రం రవిందర్ రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, రాజన్న,తాటికొండ మారుతి, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి,బ్రాహ్మణపెల్లి, లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజుల, తాటికొండ స్వప్న, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

## 96 శాతం విద్యార్థుల హాజరు

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి):

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. ఏడవ రోజు నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఐబి, జంతుశాస్త్రం, చరిత్ర పరీక్షలకు మొత్తం 4,306 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4,176 మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 130 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. మొత్తంగా ఈ పరీక్షలకు 96 శాతం హాజరు నమోదైనట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగాయని పేర్కొన్నారు.

# పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల మార్చి -05 (ప్రజాజ్యోతి)

పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి):



జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో అగ్నివీర్ వాయు ఉద్యోగ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రెండు రకాల నోటిఫికేషన్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థుల కోసం ఈ నెల 9న గుంటూరులో అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ--2026 నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన పత్రాలతో నేరుగా ర్యాలీలో పాల్గొనవచ్చని సూచించారు. అదేవిధంగా అగ్నివీర్ వాయు 2027 రిక్రూట్మెంట్‌కు సంబంధించిన మరో నోటిఫికేషన్ కూడా విడుదలైనట్లు తెలిపారు. ఇందులో అవివాహితులు, 22 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 10లోపు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. రెండు నోటిఫికేషన్లకు ఇంటర్మీడియట్ విద్యార్హతగా నిర్ణయించినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

## ఆపరేషన్ చేస్తేనే నయమవుతుందన్న వైద్యులు



ఎండపల్లి,మార్చి 05, ప్రజా జ్యోతి:

గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ,శాస్త్ర చికిత్స కోసం 4 లక్షలు ఖర్చు అవుతుందని చికిత్స చేయించే స్థోమత లేక అతని కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామానికి చెందిన కొక్కుల రాజేశం,నిరుపేద కుటుంబానికి చెంది,ఉపాధి రీత్యా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు,వీరికి బార్య, కుమార్తె కలిగి ఉండి రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం, భార్య కుట్టు మిషన్ కుడుతూ, జీవనం సాగిస్తుంది,అలాంటి కుటుంబంలో 2015 లో ఓపెన్ హార్ట్ సర్జరీ కాగా,ఇటీవల మళ్ళీ తీవ్రమైన,గుండె నొప్పి రాగా విషయం గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రికి లో చేర్పించగా గుండెకు సంబంధించిన శస్త చికిత్స అవసరం ఉందని చికిత్సకు సుమారుగా నాలుగు లక్షల రూపాయలు వరకు ఖర్చవుతుంది అని వైద్యులు తెలిపారు,రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం,డబ్బులు లేక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం, దాతలు సాయం చేయాలని వారి భార్య, కొక్కుల లక్ష్మి ఫోన్ నంబరు 9110369161,ను ఫోన్ పే గూగుల్ పే, చేసి తోచిన విధంగా సాయం చేయాలని వారు కోరుతున్నారు,

# మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



తంగళ్ళపల్లి మార్చి 5(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలంలోని మండెపల్లి మోడల్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాల కొరకు ఈనెల 10వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మామిల్ల విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరానికి గాను మండెపల్లి మోడల్ స్కూల్లో ఆరవ తరగతికి 100 సీట్లు, ఏడవ తరగతికి 4 సీట్లు, ఎనిమిదో తరగతి 1 సీటు, 9వ తరగతికి 8 సీట్లు మరియు 10వ తరగతికి 12 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మా పాఠశాల ప్రత్యేకతలు:(ఐ ఎఫ్ పి)బోర్డుల సహాయంతో బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ లు, అటల్ టింకరింగ్ ల్యాబ్, కరాటే, యోగ, గ్రంథాలయం, బాలికలకు హాస్టల్ సౌకర్యం, ఆర్టీసీ బస్సుల సౌకర్యం మరియు విశాలమైన క్రీడా మైదానం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు అదే రోజున మధ్యాహ్న 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలియజేశారు. ఆరో తరగతిలో ప్రవేశం కోరుకునే విద్యార్థులు ప్రస్తుతం ఐదో తరగతి చదువుతూ ఉండాలని అలాగే ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రవేశ దరఖాస్తు ఫీజు ఓపెన్ కేటగిరి విద్యార్థులకు రూ. 200, బీసీ,ఎస్సీ, ఎస్టీ , పిహెచ్సీ మరియు ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు రూ.125 ఉంటుందని తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 10వ తేదీలోగా ఞఞఞ.వఙ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ అనే వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

# బెస్ట్ పేపర్ అవార్డు అందుకున్న నూకల శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్ టౌన్,మార్చి 5 (ప్రజాజ్యోతి )

భారత ఆర్థోపెడిక్ రంగంలో ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ నిర్వహించిన ఐకాన్--2025 సదస్సులో కన్సల్టెంట్ విభాగంలో కరీంనగర్‌కు చెందిన ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ ఆర్థోపెడిక్ నిపుణుడు డా. నూకల శ్రీనివాస్ రెడ్డి బెస్ట్ పేపర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రతిమ వైద్య విజ్ఞాన కేంద్రంలో డా. శ్రీనివాస్ రెడ్డిని వైద్య బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవలను సహచర వైద్యులు కొనియాడారు. డా. శ్రీనివాస్ రెడ్డి 1996లో ఎం.ఎస్ ఆర్థోపెడిక్స్ పూర్తి చేసి, 2000 సంవత్సరంలో ఇటలీలోని లీకో జనరల్ హాస్పిటల్‌లో డా. మారిజియో కతాగ్ని పర్యవేక్షణలో ఇలిజారోవ్ మెథడాలజీలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ పొందారు. ఇప్పటివరకు 2000కు పైగా ఇలిజారోవ్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. అలాగే ఇలిజారోవ్ వర్క్‌షాప్‌లు, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో అనేక పరిశోధన పత్రాలు ప్రవేశపెట్టారు. ప్రముఖ వైద్య జర్నల్స్‌లో పలువురు పరిశోధన పత్రాలు ప్రచురించారు. అదేవిధంగా



అసామి ఇండియా సంస్థలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, ఫ్యాకల్టీగా సేవలందించారు. ఇప్పటికే 2003లో ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ నిర్వహించిన సదస్సులో ఉత్తమ పేపర్ ప్రదర్శనకు వ్యాఘ్రేశ్వరుడు గోల్డ్ మెడల్ అందుకున్నారు. తాజాగా ఐకాన్--2025లో బెస్ట్ పేపర్ అవార్డు పొందడం ద్వారా ఆయన పరిశోధన, వైద్య నైపుణ్యం, అకాడమిక్ సేవలకు మరో గొప్ప గుర్తింపు లభించింది. ఈ విజయం ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థకు, కరీంనగర్ వైద్య వర్గాలకు గర్వకారణమని వైద్యులు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ ఇజ్రాయిల్, సీఏవో రామచందర్ రావు, రిజిస్ట్రార్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ఎన్ ప్రసాద్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ మోతిలాల్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ నిఖిల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వరుణ్ కృష్ణ, డాక్టర్ అభిలాష్, డాక్టర్ నరేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ తిరుపతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ రావు, వైద్య విద్యార్థులు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 05:

ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని కోట్ల రూపాయల్లో దోచుకున్న సీఎంఆర్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో నిర్వహించిన దళిత సమావేశంలో వారు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత అధ్యక్షుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ పేదలకు అందాల్సిన బియ్యాన్ని కొంతమంది మిల్లర్లు కోట్ల రూపాయలుగా దోచుకుని నిర్భయంగా ఊర్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. పేదవాడు చిన్న తప్పు చేసినా పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని, కానీ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై మాత్రం అదే



చట్టాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. చట్టం అందరికీ సమానమైతే ఈ మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచుకున్న వారిని ఎవరు కాపాడుతున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మిల్లర్లను అరెస్టు చేసి జైలుకు పంపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని డివిజన్ దళిత నాయకులు పొన్నగంటి రాజనర్సు, అవునూరి రాజలింగు, దాసరి రామస్వామి, పుల్లూరి తిరుపతి, అగ్గిమల్లె కొమరయ్య, బూడిది సమ్మయ్య తదితరులు

# జోరుగా టీఎన్జీవో సభ్యత్వ నమోదు

కరీంనగర్ టౌన్, మార్చి 5 (ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ఎన్జీవో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం మెడికల్ అండ్ హెల్త్, పశుసంవర్ధక మరియు జిల్లా ట్రెజరీ శాఖలలో ఉద్యోగులు ఉత్సాహంగా సభ్యత్వం నమోదు చేసుకున్నారు.మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యోగి నాయకులు గోవిందపతి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, పాండు, ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో తెలంగాణ ఎన్జీవో సంఘం ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. సభ్యత్వం అంటే కేవలం డబ్బులు చెల్లించడం మాత్రమే కాదని, అది సంఘానికి పునాది రాళ్లను సమీకరించడం, ప్రశ్నించే పోరాట యోధులను ఒకే వేదికపైకి తీసుకురావడం అని పేర్కొన్నారు.



మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీతనంతో సేవలు అందిస్తు న్నారని కొనియాడారు. హెల్త్ ఎమర్జెన్సీ సమయంలో వారు యుద్ధంలో సైనికుల్లా తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు నోరులేని మూగజీవాలకు సేవ చేస్తూ సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని అన్నారు. పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గిరిధర్ రావు, కమలాకర్, అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ట్రెజరీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, కొండయ్య, శశి, మహేందర్, రాధా లక్ష్మి పాల్గొన్నారు. ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మ-ుజీబ్ గార్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ నల్ల లింగారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీఎన్జీవోల జిల్లా నాయకులు సంగ్యం లక్ష్మణ రావు, ముప్పిడి కిరణ్ కుమార్, సర్దార్ అరవింద్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వరరావు, ఉద్యోగులు రాజేష్, హైమావతి, హరిప్రియ, జగన్ గౌడ్, విజయలక్ష్మి, తోటరాజు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



సుల్తానాబాద్ మార్చి 5 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణాలలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై గురువారం మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 06 మార్చి పట్టణంలో వార్డుల వారీగా చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సమస్యల నివారణ, అమృత్ పైపులైన్ల పనులను త్వరితగతిన పూర్తి చేయడం, చెరువులలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, పబ్లిక్ టాయిలెట్ల శుభ్రత, ఇంటి పన్నుల వసూలు, కాలం చెల్లిన వాహనాలు మరియు అనవసర వస్తువుల తొలగింపు వంటి అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం

### మండేపల్లి సర్పంచ్ గాధగోని సాగర్



తంగళ్ళపల్లి మార్చి 5(ప్రజా జ్యోతి)

మండేపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత శిక్షణ కార్యక్రమంలో శిక్షణతో పాటు భోజనం వసతి కల్పిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,ఉపసర్పంచ్ యాస సందీప్,అమరగొండ ప్రభుదాస్,ట్రైనర్ కృష్ణ వేణి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజుపేటలో బోరు మోటర్ ప్రారంభం



గంభీరావుపేట మార్చి 5 (ప్రజా జ్యోతి):

గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు జెడ్పీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, అంకిత శిరీష నరేష్, లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ, గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని పర్ష హన్మాండ్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి రాజశేఖర్,ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం, వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లే సత్యం, ముడికే సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్, అల్లేరాజయ్య, రాజు ,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జంగ్...

- 'అసలు' వర్సెస్ 'వలస' సెగలు...!
- మూడు పార్టీల్లో అదే తీరు...
- ఎవరి గ్రూపు వారిదే... ఎవరిగోల వారిదే!
- అయోమయంలో కేడర్...



జగిత్యాల ప్రతినిధి: మార్చి 5( ప్రజా జ్యోతి)..

జగిత్యాల నియోజకవర్గ రాజకీయాలు ఇప్పుడు ఒక అంతుచిక్కని ప్రహేళికలా మారాయి. జిల్లాలోని మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలలో 'పాత–కొత్త' నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఏపార్టీ ఆఫీసు చూసిన చర్చ "ఒక్కటే మనమేవరు? మన పరిస్థితి ఏంటి?", దశాబ్దాలుగా జెండా మోసిన ఒరిజినల్ కార్యకర్తలకు ఎన్నికల ముందు వచ్చి చేరిన వలసనేతలకు మధ్య గోల్డ్ వార్ ఇప్పుడు బహిరంగ పోరాటంగా మారుతుంది, పార్టీ కోసం ఏళ్ల తరబడి జెండా మోసిన వారు ఒకవైపు.. పదవుల కోసం, ప్రాధాన్యత కోసం వచ్చిన వలస నేతలు మరోవైపు.. వెరసి జగిత్యాల రాజకీయహీటెక్కిపోతోంది.

## బిజెపి లో నిష్టావంతుల'పై 'వలస' పెత్తనం?

కమలం పార్టీలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పాత నేతలకు ఇప్పుడు ఊపిరి ఆడటం లేదు.ప్రాధాన్యత కోల్పోయిన పాత తరం నేతలు, గతంలో పార్టీని ముందుండి నడిపించిన ముదుగంటి రవీందర్ రెడ్డి, సిపల్లి రవీందర్, సిరికొండ శ్రీనివాస్, సుధాకర్ వంటి నేతలు కొందరు ఇప్పుడు నామమాత్రంగా మిగిలిపోయారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలవడంతో జగిత్యాల రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది అలాగే టిఆర్ఎస్ నుండి గెలుపొందినమాజీ మున్సిపల్ చైర్మన్ బోగా శ్రావణి బిజెపిలో చేరినప్పటి నుంచి సమీకరణాలు వేగంగా మారాయి. ఆమెకు హైకమాండ్ ప్రాధాన్యత ఇస్తుండటంతో, పాత కాపులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమను కాదని కొత్తగా వచ్చిన వారికి పెద్దపీట వేయడంపై లోలోపల రగిలిపోతున్నారు.

## కాంగ్రెస్ లో జీవన్ రెడ్డికి 'సంజయ్' సంకటం!

రాష్ట్ర రాజకీయాల్లోనే దిగ్గజ నేతగా పేరున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.బిఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరడంతో జగిత్యాల కాంగ్రెస్ రెండు ముక్కలైంది. దశాబ్దాలుగా సంజయ్ ని ఎదుర్కొన్న జీవన్ రెడ్డి వర్గం.ఇప్పుడు ఆయనతో కలిసి పనిచేయలేక, అధికారాన్ని వదులుకోలేక సతమతమవుతోంది. ఇటీవలి మున్సిపల్ పరిణామాల్లో ఈ విభేదాలు రచ్చకెక్కాయి. జీవన్ రెడ్డి వర్గం ఒకవైపు, సంజయ్ వర్గం మరోవైపు చీలిపోవడంతో సామాన్య కార్యకర్త ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో ఉన్నాడు.

## పెద్ద దిక్కులేని 'గులాబీ' వనం?

సంజయ్ కుమార్ పార్టీని వీడటంతో బిఆర్ఎస్ పరిస్థితి 'నేత లేని సైన్యం'లా తయారైంది. ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ ఎల్.రమణ ఒక వర్గంగా, దావ వసంత మరో వర్గంగా విడిపోయారు. జిల్లాలో పార్టీని నడిపించే 'పెద్ద దిక్కు' కరువైందని కార్యకర్తలు వాపోతున్నారు. సంజయ్ వెంటజె కాంగ్రెస్ లోకి వెళ్లిన వారు కూడా తాము బిఆర్ఎస్ వాళ్లమేనని చెప్పుకోవడం గమనార్హం. అటు సంజయ్ వర్గం, ఇటు స్థానిక నేతల మధ్య ఆధిపత్య పోరుతో గులాబీ కోట బీటలు వారుతోంది. జగిత్యాల కోటలో రాజకీయ వేడి చల్లారేలా కనిపించడం లేదు. పార్టీల సిద్ధాంతాల కంటే వ్యక్తిగత ఆధిపత్య పోరే ఇక్కడ ఎక్కువగా కనిపిస్తోంది. వలస నేతల దూకుడుకు పాత నేతలు బ్రేకులు వేస్తారా? లేక వారే సర్దుకుపోతారా? అన్నది రాబోయే ఎన్నికల ఫలితాలే తేలుస్తాయి.

# వేములవాడలో లాడ్జ్‌లపై పోలీసుల నిఘా

## నిర్వాహకులకు కఠిన హెచ్చరికలు

వేములవాడ, మార్చి5 (ప్రజా జ్యోతి)

వేములవాడ టౌన్ పోలీస్ పరిధిలోని లాడ్జ్‌లు మరియు వసతి గృహాల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో లాడ్జ్‌లు, గెస్ట్ హౌస్‌ల నిర్వాహకులతో టౌన్ పోలీస్ స్టేషన్‌లో పట్టణ సిఐ వీరప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రతా పరమైన అంశాలు, చట్టపరమైన బాధ్యతలపై నిర్వాహకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి లాడ్జ్‌లో బస చేసే అతిథుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను పరిశీలించి వాటి ప్రతులను భద్రపరచాలని సూచించారు. భద్రతా దృష్ట్యా లాడ్జ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రికార్డింగ్స్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే 18 సంవత్సరాల లోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకులు లేకుండా గదులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. లాడ్జ్ గదులు మరియు ప్రాంగణంలో మద్యపానం పూర్తిగా నిషేధించాల్సిందిగా ఆదేశించారు. నిబంధనలు, నిషేధాలు మరియు పోలీసు సూచనలకు సంబంధించిన బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. పోలీసుల సూచనలు, చట్టపరమైన నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం లాడ్జ్ నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.





# బదనకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ముస్తాబాద్, మార్చ్ 5 ( ప్రజా జ్యోతి ):

ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ నాణ్యత, పనుల పురోగతి తదితర అంశాలను సమీక్షించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, వార్డ్ మెంబర్ తుపాకుల శ్రీను, పద్మ గౌడ్, కార్యదర్శి నవ్య మేడం, వార్డ్ మెంబర్ శరత్ గారు పాల్గొన్నారు. గ్రామంలో పేదల గృహ స్వప్నం సాకారం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి**

**శాఖలకు నిర్దేశించిన పక్కా ప్రణాళిక, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి**

**6 నుంచి జూన్ 12 వరకు కార్యక్రమాలు**

**మార్చి 12 వ తేదీన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**





రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 05 (ప్రజాజ్యోతి )

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. మండల అధికారులు తమ పరిధిలోని హౌసింగ్, పీఆర్, ఆర్ అండ్ బీ, సెస్ ఏఈలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, మండల వైద్యాధికారులు, ఎస్ హెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై చర్చించాలని, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ప్రజాప్రతినిధులను ఆయా కార్యక్రమాలకు ఆహ్వానించి సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 12 వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ ల సర్పంచులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు సభ్యులు, చైర్మెన్లకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న పథకాలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

### ఐదు దశలో కార్యక్రమాలు

ఏప్రిల్ 2 (మొదటి దశ) గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ, ఏప్రిల్ 16 (రెండో దశ), మండల స్థాయిలో కార్యక్రమాలు , మే 2 (మూడో దశ), నియోజకవర్గ స్థాయి-ంలో కార్యక్రమాలు మే 22 (నాలుగో దశ) జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు జూన్ 2 వ తేదీ (ఐదో దశ) రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. గ్రామ సభ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలో చేపట్టనున్న పనులు, యాక్షన్ ప్లాన్, లక్ష్యాల వివరాలు వెల్లడించారు.

### వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాలు

పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కరణ , పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యం లో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. యు-ంవజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిం చబడుతుంది. అటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, డీ టీఓ లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి- 05:

ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు .జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి ఓపి సేవలను పరిశీలించి డెంటల్ ఓపి కు వస్తున్న కేసులు , అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ హెల్త్ చెక్ అప్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అవసరమైన వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ లతో మాట్లాడారు.ఎన్.సి.డి విభాగం పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ



పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, సిబ్బంది, పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం




రాయికల్, మార్చి 05 (ప్రజా జ్యోతి)

పట్టణ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో గురువారం నూతన ట్రాన్స్ఫార్మర్ను మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజపాలనలో డ్రైనేజీ రోడ్డు పనులు ఒడ్డెరకాలనిలో పూర్తి అయ్యేనా.?

సారంగపూర్, మార్చి5,(ప్రజాజ్యోతి)..



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఒడ్డెరకానిలో కాలనీ వాసులు డ్రైనేజీ రోడ్డు పైకి రావడం వల్లఇబ్బంది పడుతున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ముందుగా డ్రైనేజీ సీసీ రోడ్డు పూర్తి చేయాలనీ ప్రజా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉదయం సమయంలో కాలనీ వాసులు ఇండ్ల నుండి వచ్చిన నీరు రోడ్డు మీద పారిపోవడంతో కాలనీ వాసులు నడవలేక పోతున్నారు. గ్రామ సర్పంచు పల్లపు మాధవి ని వివరణ కోరగా మేము కొత్తగా ఎన్నిక అయ్యాం, కాలనీ ప్రజలు డ్రైనేజీ సీసీ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే ,ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో మాట్లాడి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మాధవి తెలిపారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,మార్చి 05,ప్రజాజ్యోతి:



సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న మ్యూల్ అకౌంట్ దారులపై కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించాయని. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం చేపట్టిన ఆపరేషన్ క్రాక్‌డౌన్'లో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గురువారం తెలిపారు.కరీంనగర్‌లోని నాలుగు ప్రధాన బ్యాంకుల్లో మొత్తం 34 మ్యూల్ ఖాతాలను పోలీసులు గుర్తించాగా. ఈ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు దాదాపు 1000కు పైగా అక్రమ లావాదేవీలు జరిపినట్లు విచారణలో వెల్లడైందని సీపీ తెలిపారు, ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు 20 కేసులు నమోదు చేసి, నిందితులపై కొత్త చట్టం బి ఎన్ ఎస్ సెక్షన్ 112 ప్రకారం చర్యలు తీసుకోనున్నామని పేర్కొన్నారు,కొందరు వ్యక్తులు స్వల్ప కమీషన్ల ఆశతో తమ బ్యాంకు ఖాతాల వివరాలు, వాటికి అనుసంధానమైన ఫోన్ నంబర్లను అపరిచితులకు అందజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితుల నుండి దోచుకున్న సొమ్మును ఇలాంటి ఖాతాల్లోకి మళ్లించి వాడుకుంటున్నారని వివరించారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలను ఇవ్వడం లేదా వివరాలు చెప్పడం నేరమని, అలా చేసే వారిని కూడా నేరస్థులుగానే పరిగణిస్తామని హెచ్చరించారు.ప్రజలు తమ బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటిపి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులకు ఇవ్వకూడదని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు, విచారణను వేగవంతం చేసి మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీపీ తెలిపారు.

# మహిళల ఆరోగ్యంపై అవగాహన

కరీంనగర్ టౌన్, మార్చి 5( ప్రజాజ్యోతి )




శాతవాహన ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో బాలికల కోసం మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం మహిళా సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివో లైఫ్ సైన్సెస్ ట సన్‌రైజ్ హాస్పిటల్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ నయని ఇంజమూరి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హార్మోన్ అసమతుల్యత వల్ల శరీరంలో జీవక్రియలకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీనివల్ల జీవనశైలిలో మార్పులు వచ్చి పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటువంటి సమస్యలను నివారించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం అవసరమని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొంటూ విద్యార్థినుల ఆరోగ్యం కోసం విశ్వవిద్యాలయం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, ఓఎస్‌డీ టు వీసీ డాక్టర్ డి. హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి, మహిళా సెల్ డైరెక్టర్ డాక్టర్ వి. నమ్రత, వార్డెన్లు సావిత్రి, జయంతి, సంధ్యతో పాటు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాచర్ల తిమ్మాపూర్ లో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఎల్లారెడ్డిపేట మార్చి 5 (ప్రజా జ్యోతి)




ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ లో శ్రీశ్రీ ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం రోజున పుట్టకు దాని పోసి, మధ్యాహ్నం నల్ల పోచమ్మ కు బోనాలు తీసుకుంటామని, శుక్రవారం ముత్యాల పోచమ్మ కళ్యాణం ,ఆదివారం ఉదయం 3 గంటల 45 నిమిషాల వరకు అమ్మవారు కి బోనాలతో ముగుస్తాయని అన్న వితరణ ఉంటుందని అంబేద్కర్ మాల సంఘం రాచర్ల తిమ్మాపూర్ కుల పెద్ద మనుషులు సభ్యులు తెలిపారు,

## గ్రామాల ప్రగతే లక్ష్యంగా 'ప్రజా పాలన' పనులు

### బీర్ పూర్ లో సన్నాహక సమావేశం



బీర్ పూర్, మార్చి 05 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి నివేదిక' (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణపై గురువారం బీర్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ వారం రోజుల పాటు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, పారిశుధ్యం, మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మరియు ఎంపీవోలు మాట్లాడుతూ.. ప్రజా పాలన లక్ష్యాలను చేరుకోవడంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో అందజేయాలని ఆదేశించారు. 99 రోజుల ప్రగతి నివేదికలో భాగంగా ప్రతి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్‌లో గోల్డ్ లోన్లపై ఫ్రాంకింగ్ ఛార్జీల వివాదం




ముస్తాబాద్, మార్చ్ 5 ( ప్రజా జ్యోతి ):

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో గోల్డ్ లోన్ కోసం వెళ్లిన ఖాతాదారుల నుంచి ఫ్రాంకింగ్ చార్జీల పేరుతో అధిక వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా 200 ఉండాల్సిన ఫ్రాంకింగ్ ఫీజుకు 400 వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. అదనంగా మరో 200 కూడా తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా రెట్టింపు వసూళ్లతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతూ, లక్షల్లో డబ్బు దండుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రాంకింగ్ సేవలను సిద్దిపేట నుంచి తీసుకొచ్చి ముస్తాబాద్‌లోనే విక్రయాలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అసలు బ్యాంకులోనే ఫ్రాంకింగ్ చేయవచ్చా? అనే ప్రశ్నలకు స్పష్టత ఇవ్వకుండా, "ఎవరికి చెప్పుకుంటావో చెప్పు" అంటూ సమాధానం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

## రోడ్లు ఇలా, వెళ్లేదేలా.



శంకరపట్నం, మార్చి5( ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గుడాటిపల్లి, గ్రామం నుండి మెట్పల్లి వెళ్లే దారి ఎన్నో ప్రమాదాలు అయ్యే అందుకు ఆస్కారంగా మారిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ దారి చాలాచోట్ల ధ్వంసం అయింది గత సంవత్సరం భారీ వర్షాలు కురవడం వల్ల ఈ దారి అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమతలు చేయలేదు. ఎదురెదురుగా వాహనాలు వస్తే రాత్రి సమయంలో ఈ దారి గుంట కొత్తవారు ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతాయి ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మత్తులకు కనీసం మట్టి అయినా పోసి ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం లేకుండా దారిని సరిచేయాలని కోరారు.

## మొలంగూర్ లో తాళం వేసిన ఇంట్లో చోరీ

శంకరపట్నం, మార్చి5 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలోని ఓ నిరుపేద ఇంట్లో చోరీ జరిగింది. పేద కుటుంబంలోని బంగారం వెండి నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ సందర్భంగా బాధితురాలు మరాఠీ రాజేశ్వరి మాట్లాడారు. బీసీ కాలనీలో నివాసముంటున్న తన ఇంట్లో గుర్తుతెలియని, వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని ఆమె తెలిపింది. ఇంట్లో దాచిన అర్ధతులం బంగారం కమ్మలు కాళ్ల పట్టీలు సుమారు 50 తులాల వెండి పట్టీలు, ఇంట్లో దాచి ఉంచిన నగదు తో కలిపి సుమారు రెండు లక్షల రూపాయల వరకు తనకు నష్టం జరిగిందని బాధితురాలు రాజేశ్వరి తెలిపారు.



## రవీంద్రభారతిలో గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు నారీ కీర్తి అవార్డు ప్రదానం



ముస్తాబాద్, మార్చి 5 ( ప్రజా జ్యోతి ):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 సందర్భంగా తెలంగాణ భాషా సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ప్రతిష్టాత్మకమైన "నారీ కీర్తి అవార్డు"ను ప్రదానం చేశారు. మహిళా సాధికారత, సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక అభివృద్ధి రంగాల్లో ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని మహిళల సేవలను కొనియాడారు. ఈ అవార్డు ప్రదానం ద్వారా గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సేవలకు మరింత ప్రోత్సాహం లభించింది.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద గృహప్రవేశం



ముస్తాబాద్, మార్చి 5 ( ప్రజా జ్యోతి ):

ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాంరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద సంపంగి మమత--శ్రీనివాస్ తమ నూతన గృహాన్ని నిర్మించుకొని గృహప్రవేశం కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు గృహనిర్మాణం ద్వారా స్థిరమైన నివాస సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని నూతన గృహ యజమానులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**కరీంనగర్ కార్పొరేషన్ , మార్చి 5 (ప్రజాజ్యోతి )**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని డివిజన్ల వారీగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. నగరంలోని 66 డివిజన్లలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు మొదటి పది రోజుల కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగానిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి పది రోజుల పాటు ప్రతి రోజు ఐదు డివిజన్లలో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మార్చి 6న మొదటగా 1, 2 డివిజన్ల పరిధిలోని హనుమాన్ నగర్, చంద్రపురి కాలనీలలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు కార్యాలయ ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టి అన్ని విభాగాల చాంబర్లు, పరిసర ప్రాంతాలను శుభ్రపరచనున్నట్లు తెలిపారు. అలాగే మొదటి పది రోజుల్లో విభాగాల వారీగా పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు పేర్కొ న్నారు. డివిజన్ల వారీగా పారిశుధ్య పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, ఖాళీ స్థలాల శుభ్రత, డెబ్రీస్ మరియు భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు, సిల్ట్ తొలగింపు, కలుపు మొక్కల తొలగింపు వంటి పనులను పూర్తిచేయాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా నీటి సరఫరా లీకేజీలను గుర్తించి అరికట్టడం, పార్కులను శుభ్రపరచడం, ఓపెన్ జిమ్‌ల మరమ్మతులు చేయడం, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైన చోట కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి నగరవ్యాప్తంగా అన్ని లైట్లు వెలిగేలా చూడాలని సూచించారు. కార్పొరే టర్లు, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించాలని మేయర్ పిలుపు నిచ్చారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బర్త్ ఢ డెత్, ప్రాపర్టీ అసెస్మెంట్, ట్రేడ్ లైసెన్స్, హౌస్ పర్మిషన్స్, ట్యాప్ కనెక్షన్లు, మ్యూటేషన్ తదితర దరఖాస్తులతో పాటు ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో చాంబర్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం డివిజన్ల వారీగా పారిశుధ్యం, ఇంజనీరింగ్ పనులను పెద్ద ఎత్తున చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ వేణు మాధవ్‌తో, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బీర్ పూర్ పాఠశాలలో ఘనంగా క్విజ్ పోటీలు

**బీర్ పూర్, మార్చి 05 (ప్రజా జ్యోతి):**




విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బీర్ పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో గురువారం క్విజ్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో 'పీఎం శ్రీ' పథకంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి.. తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈ.వి.ఎస్ మరియు కరెంట్ అఫైర్స్ (జీకే) అంశాలపై 50 ప్రశ్నలతో 50 మార్కులకు ఈ పోటీ నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఎంతో చురుగ్గా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భయాన్ని, పరీక్షల ఫోబియాను తొలగించి, వారి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడమే ఈ క్విజ్ ఉద్దేశమని తెలిపారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో చదవాలనే కసిని, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. పోటీలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు కంపాస్ బాక్సులు, స్కూల్ అట్లాస్, ఎగ్జామ్ ప్యాడ్లు మరియు నోట్ బుక్స్‌ను బహుమతులుగా అందజేశారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, బి. స్వరూప, బి. లలిత, జి. మౌనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో, మార్చి 5 (ప్రజాజ్యోతి )**



ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామ-సభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత- మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం- వ్యవసాయం, విద్య, యువత-క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో వీ-హబ్ కేంద్రం ప్రారంభం

## మహిళలకు వ్యాపార నైపుణ్య శిక్షణ

## : కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి):**

పెద్దపల్లి మండలం రంగంపల్లిలో నూతనంగా నిర్మించిన వీ-హబ్ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం రంగంపల్లిలో నిర్మించిన వీ-హబ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీ-హబ్ కేంద్రానికి సంబంధించిన భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయని, అవసరమైన ఫర్నీచర్ కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలోని మహిళలకు వ్యాపార రంగంలో అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు చెప్పారు. వీ-హబ్ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) కాళిందిని, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్



**గంభీరావుపేట మార్చి 5 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్ పంట పొలాలను పరీక్షించడం జరిగింది . అగ్గి తెగులుకు సంబంధించి మరియు యూరియా చల్లె పద్ధతి గురించి రైతులకు తగు సూచనలు చేశారు. అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటున్న మండల వ్యవసాయ అధికారి గారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతు గంట శ్రీనివాస్ ముకుందలు పాల్గొన్నారు.

# మాతృభాష మాట్లాడినందుకు శిక్ష నవజ్యోతి పాఠశాలలో వివాదం

**ముస్తాబాద్, మార్చిన 5 ( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పరిధిలోని నవజ్యోతి పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులపై విధించిన శిక్ష వివాదాస్పదమైంది. పాఠశాలలో తెలుగు మాట్లాడుతున్నారని, భాషా నియమాన్ని పాటించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులందరినీ గంటపాటు తరగతి గది బయట నిలబెట్టినట్లు సమాచారం. అనంతరం రేపు (05-03-2026) ఒక రోజు పాటు పాఠశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ చర్యపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాతృభాషలో మాట్లాడినందుకు శిక్షించడం అన్యాయమని, ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని వారు పేర్కొన్నారు. విద్యా సంస్థలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాల్సిన సందర్భంలో ఇటువంటి చర్యలు సరైనవి కావని అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత మండల విద్యా అధికారిని (ఎంఈఓ) వివరణ కోరగా, ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకుంటామని తెలిపారు. తప్పులు నిర్ధారణైతే పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

